


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 17 మార్చి 2025 11 పేజీలు




# భానుడి భగభగ...
# జీవాల విలవిల..!

- మూగ జీవాల రోదన
- చెరువుల్లో నీరంతా ఖాళీ
- పెరుగుతున్న ఎండ వేడిమి
- పశుపక్ష్యాదుల దాహార్తికి కష్టం
- చల్లని పానీయాల వైపు జనం మొగ్గు

సూర్య, వీణవంక:

మార్చి నెలలోనే ఎండను తాళలేక మూగజీవాలు పడుతున్న రోదన చూడలేక ఉంది. నీరు లభ్యం కాక గొంతెండి పరితపిస్తున్నాయి. మండల సమీపంలోని అంతరగంగ కొండపై ఉన్న కోతులు, వీధిలో తిరిగే కుక్కలు, పశు పక్ష్యాదులు, తదితర మూగ జీవులు ఇండ్లలోకి, వీధుల్లోకి వెళ్లి దాహం తీర్చుకుంటున్నాయి. మూగజీవుల కష్టాన్ని గుర్తించి నీటి కుంటలను తవ్వించి అందులో నీరు వదిలి పశుపక్ష్యాదులకు, తదితర జీవాలకు తాగునీటిని ప్రభుత్వం అందించే సౌలభ్యం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆదివారం ఎండ వేడిమితో తాగడానికి నీరు లేక మూగజీవాలైన కుక్క కుళాయి దగ్గరికి వెళ్లి ట్యాప్ ను ఓపెన్ చేసుకొని నీళ్లు తాగడం " సూర్య రిపోర్టర్ " కెమెరాకు చిక్కింది. 2లో...





### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రభుత్వ భూమిలో...
## యదేచ్ఛగా అక్రమ బండరాళ్ల తవ్వకాలు...

- అనుమతులు లేకుండానే క్రషర్‌కు బండరాళ్ల తరలింపు.
- పర్మిషన్ లేకున్నా బండలను బ్లాస్టింగ్ చేసిన కాంట్రాక్టర్...
- బండల బ్లాస్టింగ్ కొరకు రూ. 2 కోట్ల నిధుల డ్రా..
- అధికారులు కాంట్రాక్టర్ క్రషర్ నిర్వాహకులు కుమ్మక్కై ప్రభుత్వ ఖజానాకు గండి..
- అధికారుల కను సన్నల్లోనేనా అక్రమ రవాణా...?
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..

సూర్య గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ప్రభుత్వం దాదాపు 300 ఎకరాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ భూమిలో ఏలాంటి పర్మిషన్ లేకుండా లక్షలు విలువ చేసే బండరాళ్లను ముస్తఫా నగర్ గ్రామ శివారు లోని స్టోన్ క్రషర్ కు అక్రమంగా జేసీబీ (మిగతా 2లో)





### అర్బన్ నక్సల్స్ చేతిలో
## తెలంగాణ ప్రజల ఆస్తుల చిట్టా..

- రేవంత్ సర్కారుపై మండిపడ్డ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- 15 నెలల్లో లక్ష 58 వేలకోట్ల అప్పు చేశారని విమర్శ
- మరో శ్రీలంకలా తెలంగాణ పరిస్థితి మారనుందన్న కేంద్ర మంత్రి
- బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనన్న బండి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిదే ఆధిపత్యమని ధీమా
- పార్టీ క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారైనా వేటు తప్పదని హెచ్చరిక



సూర్య రాజన్న సిరిసిల్ల.

తెలంగాణ ప్రజల ఆస్తుల చిట్టాను రేవంత్ రెడ్డి సర్కార్ అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టుతోందని కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు ఎంపీ బండి సంజయ్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో నూతన జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్రక్కుల గణన సంద ర్భంగా తీసుకున్న తెలంగాణ ప్రజల సమస్త సమాచా రాన్ని గోప్యంగా ఉంచాల్సింది పోయి అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టారని ఆరోపించారు. అన్ని వ్యవస్థలను రేవంత్ రెడ్డి అర్బన్ నక్సల్స్ తో నింపుతున్నారని విమ ర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపినీ గెలిపించే ందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారని, మేధావులు, ప్రభుత్వ ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అసంతృ ప్తిగా ఉన్నారన్నారు. అందుకే మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించారని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలను (మిగతా 2లో)



# భానుడి భగభగ.... జీవాల విలవిల....!!

**సూర్య, వీణవంక:**

**పెరుగుతున్న ఎండ వేడిమి....**

జిల్లాలో వేసవి ఎండ వేడిమి నానాటికి అధికం అవుతోంది. ఎండ తీవ్రత ఇప్పటికే అధిక సెల్సియస్ కు చేరుకుంది. ప్రజలు ఎండ తీవ్రతకు తాళలేక ఉదయం 11 గంటలు దాటితే ఇంటి నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. పిల్లలు, వయోవృద్ధులు ఎండకు జడిసి బయటకు రావడం లేదు. వడదెబ్బ తగులుతుందని భయపడుతున్నారు. నీరు లభించక పశు పక్ష్యాదులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. 10 గంటలకు సూర్యుడి ప్రతాపం మొదలైతే సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతోంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి ఎండ తీవ్రత అధికంగానే ఉందని చెప్పవచ్చు. పగలంతా వేడెక్కిన భూమి, ఈ మార్చిలో అంతంతమాత్రంగా ఉండే చలి, ఇంకొన్నాళ్లు రాత్రయితే వేడిమి సెగకు ఇళ్లలోనూ ఉండలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మార్చి నెల ఆరంభంలోనే ఈ విధంగా ఉంటే ఇక ఏప్రిల్, మే నెలలో మరింత అధికమయ్యే అవకాశం ఉంది. చెరువులు, కుంటల్లో ఇప్పటికే నీరు ఇంకి పోయి అంతర్జలాల స్థాయి కూడా తగ్గుముఖం పడుతోంది.

**- పేదల ఫ్రిడ్జికి డిమాండ్....**

ఎండాకాలం వచ్చిందంటే పేదవాడి ఫ్రిడ్జి (కూజా, కుండ)కి డిమాండ్ అధికంగా ఉంటుంది. మట్టితో తయారు చేసిన ఈ కుండలు, కూజాలను కొనడానికి పేద, ధనిక తేడా లేకుండా అందరు వస్తున్నారు. మట్టితో తయారు చేసిన వీటిలోని నీరు తాగితే ఆరోగ్యానికి మంచిదని ధనికులు సైతం వీటిని కొనుగోలు చేస్తున్నారు. మట్టి బాటిళ్లు, కూజాలను కూడా కొనుగోలుదారుల అభిరుచులకు అనుగుణంగా తయారు చేసి విక్రయిస్తున్నారు.

**- ఎండ వేడిమికి ప్రత్యామ్నాయ దిశగా ప్రజలు....**

రాబోయే రోజుల్లో తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉంటాయి. ఉగాది దాటితే ఎండ తీవ్రత మరింత అధికమవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈసారి ఖరీఫ్ లో వర్షపాతం తక్కువగా నమోదైంది. ప్రస్తుతానికి తాగునీటి సమస్య అంతగా లేకున్నా రాబోయే రోజుల్లో




తీవ్రమయ్యే అవకాశం ఉంది. దాహం తీర్చుకోవడానికి ప్రజలు చల్లని పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. మధ్యాహ్న సమయంలో చల్లని చెరకు రసం, కూల్ డ్రింకు షాపులు, ఐస్ క్రీం పార్లర్లు కిటకిటలాడుతున్నాయి. నిమ్మకాయ సోడా, జ్యూస్, లస్సీతో పాటు వివిధ రకాల పండ్ల రసాలు, పానీయాలు, చల్లని మజ్జిగ తాగుతున్న దృశ్యాలు కనిపించడం సర్వసాధారణమైంది. ఎండకు అనుగుణంగా చల్లని చెరకు రసం దుకాణాలు వీధి వీధిలో కనిపిస్తున్నాయి. తాగడానికి జనం క్యూ కడుతున్నారు. పుచ్చకాయలు, కర్భూజాలకు డిమాండ్ పెరిగింది. సీజన్ కు అనుగుణంగా పుచ్చకాయలు, కర్భూజాల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. గతంలో కిలో రూ. 30 ఉన్న ధర నేడు ఏకంగా రూ. 70 లకు విక్రయిస్తున్నారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రభుత్వ భూమిలో...

# యదేచ్చగా అక్రమ బండరాళ్ల తవ్వకాలు...

(మొదటి పేజి తరువాయి)

సహాయంతో టిప్పర్లు ట్రాక్టర్ల తో తరలిస్తున్నారు. పట్టపగలే యదేచ్ఛగా అక్రమ బండరాళ్ల తరలింపు జరుగుతున్న అధికారులు అటువైపు చూడడం లేదు. ఈ తతంగమంతా అధికారులు కాంట్రాక్టర్ క్రషర్ నిర్వాహకులు కుమ్మక్కై జరుగుతుందా అని పలువురు గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**- పర్మిషన్ లేకున్నా...**

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లో రోడ్లు సెంట్రల్ లైటింగ్ కల్వర్టుల నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం కొరకు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ మైనింగ్ నుండి ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా అక్రమంగా జిలిటెన్ స్టిక్స్ పెట్టి బండరాళ్లను యదేచ్ఛగా బ్లాస్టింగ్ చేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి.కేవలం రూ. 40 లక్షల వరకు బ్లాస్టింగ్ చేసి దాదాపు రూ. 2కోట్లు నిధులు డ్రా చేసుకున్నాడు.బండరాళ్లను కొంతమేర రోడ్డుకు సైడ్ వాలుగా నిర్మించారు. మిగతా బండరాయిని ప్రభుత్వం నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ప్రైవేటు క్రషర్ కు బండరాళ్లను తరలిస్తుంటే అధికారులు యంత్రాంగం ఏం చేస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**- నాణ్యతలేని రోడ్లు..**

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లో భాగంగా నిర్మించిన రోడ్లు పూర్తిగా నాసిరకంగా ఉన్నాయి.రోడ్డు వేసేముందు కంకర వేసి రోడ్డు రోలరు తో తొక్కించకపోవడంతో ఏడాది కాకముందే పగుళ్లు చూపుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్లు నాసిరకంగా నిర్మిస్తే క్వాలిటీ కంట్రోల్ అధికారులు బిల్లులు విడుదల చేయడంపై పలు అనుమానాలకు తావిస్తోంది.

**- ఇసుకకు బదులు డస్ట్ వాడకం...**

కల్వర్టుల నిర్మాణంలో ఇసుకకు బదులు బండరాయిలనుండి తీసిన దస్టును వాడుతున్నారు. సదరు కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా పనులు చేస్తుంటే సంబంధిత (టీజి ఐఐసి) అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా బండరాళ్ల తరలింపును ఆపి పనుల నాణ్యతను చూసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**చర్యలు తీసుకోవాలి..**



గ్రామంలోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లో పనులు నాసిరకంగా చేస్తున్నారు. ఇసుకకు బదులు డస్ట్ వాడుతున్నారు. మూడు నెలలకే రోడ్లు నేర్రెలు బారాయి. ప్రభుత్వము నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా పట్టపగలే యదేచ్చగా బండరాళ్లను బ్లాస్టింగ్ చేసి అక్రమంగా క్రషర్ కు కాంట్రాక్టర్ అమ్ముకుంటున్నాడు. కేవలం రూ. 40 లక్షల వరకు బ్లాస్టింగ్ చేసి,ఇప్పటి వరకు దాదాపు రూ.2 కోట్లు బ్లాస్టింగ్ కొరకు అధికారులతో కుమ్మక్కై నిధులు డ్రా చేసుకున్నాడు. కాంట్రాక్టర్ క్రషర్ నిర్వాహకులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

**- ఓరగంటి నర్సింలు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు, నర్మాల**

**కన్నెత్తి చూడని అధికారులు...**



ప్రతిరోజు పట్టపగలే జెసిబి టిప్పర్లు ట్రాక్టర్లతో బండరాయి తరలిపోతుంది. సంబంధిత శాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లో చేస్తున్న పనులు పూర్తిగా నాసిరకంగా ఉన్నాయి. టీజీఐఐసీ అధికారుల పర్యవేక్షణ అవసరం. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వారిపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి.

**- దాసరి చంద్రం గ్రామస్తుడు, నర్మాల**

# ఎస్ఆర్ఎస్పీ కెనాల్ ఎస్కేప్ గేట్ మరమ్మత్తులు

**సూర్య, వీణవంక**

ఎస్ఆర్ఎస్పీ కెనాల్ ఎస్కేప్ గేట్ గత 19 రోజుల క్రితం పాడై పోయినందున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ షెటర్ మరమ్మతులు సొంత ఖర్చులతో చేయించారు. ఆదివారం ఎస్కేప్ నుంచి కల్వల చెరువు దిగువన లస్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి చెక్ డ్యామ్ నింపడానికి నీటిని వదలడం జరిగింది. వీణవంక వాగు పరివాహక ప్రాంత రైతులు ఎవరు అధైర్య పడకుండా, వేసిన పంట ఎండిపోకుండా, ఇచ్చిన నీటితో అటు త్రాగునీరు ఇటు సాగునీరు రెండు రకాలలుగా ఎవరికి ఇబ్బంది కాకుండా చూసుకుంటానని, చేతికి వచ్చిన పంట ఎండిపోకుండా నీటిని వాడుకోవాలని ప్రణవ్ తెలిపారు. ప్రణవ్ ఆదేశాలతో ఎస్కేప్ గేట్ లేపి నీటిని క్రిందికి వదలడం జరిగింది.



# అర్బన్ నక్సల్స్ చేతిలో తెలంగాణ ప్రజల ఆస్తుల చిట్టా..

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా బండి సంజయ్ అభినందించారు. అనంతరం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ సర్కారు పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణను మారో శ్రీలంకలా మారుస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెరగాలంటే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఏం నిధులు ఇచ్చిందో చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని, రాష్ట్ర ప్రభుత్వం గద్దెనెక్కిన 15 నెలల్లో ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ అసలు మనుగడలోనే లేదన్న బండి సంజయ్, బి ఆర్ ఎస్,కాంగ్రెస్ లో రెండు ఒకటేనని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడానికి కార్యకర్తలు అంతా కృషి చేయాలని పిలుపునిచ్చిన బండి సంజయ్, కార్యకర్తలను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా గెలిపించే బాధ్యత తమ అందరిపైన ఉందని అన్నారు.

**- ఆర్యవైశ్యుల వ్యతిరేకి సీఎం రేవంత్ రెడ్డి.**

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన పొట్టి శ్రీరాములు పేరును తెలుగు యూనివర్సిటీకి తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలను బండి సంజయ్ తీవ్రంగా ఎండగట్టారు. పొట్టి శ్రీరాములు తెలంగాణ వ్యతిరేకి కాదని, ఆయన ఉమ్మడి తెలుగు రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ద్వారా ఆర్యవైశ్యులకు వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. పొట్టి శ్రీరాములు పేరులాగే మరింతమంది ఆంధ్ర ప్రముఖుల పేర్లను తొలగించే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు.

## పనిచేసే కార్యకర్తలను గుర్తించే పార్టీ బిజెపి

**- జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి**

క్రమశిక్షణతో పని చేస్తే ప్రతి కిందిస్థాయి కార్యకర్తకు కూడా బిజెపిలో గుర్తింపు లభిస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి అన్నారు. కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాధారణ కార్యకర్త అయిన తనకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించడమే బిజెపిలో కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందనే దానికి నిదర్శనం అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలుగా మనల్ని మనం గెలిపించుకోవాలని పార్టీ కేడర్ కు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు, రాష్ట్ర నాయకులు,ఎర్రం మహేష్, మ్యాన రాంప్రసాద్, ఆడెపు రవీందర్, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, కోనరావుపేట మండల శాఖ అధ్యక్షులు మిరియాల్ కార్ బాలాజీ లతోపాటు పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో ప్రమాద బాధితులను పరామర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సుల్తానాబాద్ నుంచి పెద్దపల్లివైపు విద్యార్థులతో వెళుతున్న ఆటో రోడ్డుపై నిలిపి ఉన్న ఓ లారీని ఢీకొన్న సంఘటనలో సుల్తానాబాద్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్వల్పంగా గాయపడగా ఆదివారం కరీంనగర్ పట్టణంలోని అపోలో ఆస్పత్రి, ఆదిత్య హాస్పిటల్లో చికిత్స పొందుతున్నా కిషోర్, ఆదిత్య లను.. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి పరామర్శించారు.. ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు..

## అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామ అభయాంజనేయ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దేవాలయానికి విచ్చేసి, స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఆలయ అధ్యక్షులు గొరిగె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాంపల్లి కుమారస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ ఆచార్యులు, శ్రీధరాచార్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామిడి శ్రీనివాస్ రెడ్డి, కాంతాల సమ్మిరెడ్డి, పోరెడ్డి తిరుపతి రెడ్డి, చాడ రాజేందర్ రెడ్డి, కామిడి శ్రీకాంత్ రెడ్డి, నలుబాల రాజేష్, మారముల్ల ప్రభు, జీడి వెంకటస్వామి, కనవేన తిరుపతి, జీడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలులో ఐదు రోజులపాటు ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి బ్రహ్మోత్సవాలను కనుల పండుగగా నిర్వహిస్తారు.మూడవరోజు శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి అలవేలుమంగ కళ్యాణం కు పెద్ద ఎత్తున భక్తులు ,మహిళలు మంగళారతులు, ఒడిబియ్యం తీసుకువచ్చి స్వామివారి కళ్యాణం వేద మంత్రాలు మధ్య చాలా నేత్రపర్వంగా కళ్యాణం ని జరిపించారు.మహిళలు ఒడి బియ్యం



సమర్పించారు. స్వామి వారికి కళ్యాణానికి వస్తురూపమైన ధన రూపేనా సమర్పించిన దాతలను ఆలయ కమిటీ చైర్మన్ బాలమల్లు కమిటీ సభ్యులు కలిసి వారిని శాలువలతో సత్కరించారు. నాయకులు ప్రజలు భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించి కట్న కానుకలు సమర్పించి తీర్థప్రసాద సేకరించారు. వచ్చిన భక్తులకు జనగామ శరత్ రావు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు, చైర్మన్ బాలమల్లు, కమిటీ సభ్యులు లింగంపల్లి ఎల్లా గౌడ్, మాజీ సర్పంచ్ సరిత శ్రీనివాసరావు, చిట్నేని అంజన్ రావు, జిల్లెల్ల మల్లేష్,బొంపల్లి సురేందర్రావు,కొండం విష్ణు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ పట్టణంలో దిష్టి బొమ్మల దగ్ధం

**- కేసీఆర్,కెటిఆర్,జగదీశ్ రెడ్డిల బొమ్మలను దగ్ధం చేసిన ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**సూర్య, ముస్తాబాద్**

అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.సభలో స్పీకర్ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముస్తాబాద్ పట్టణంలోని రాజీవ్ గాంధీ ప్రధాన చౌకు రహదారిపై కెసిఆర్, కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు.ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లా బాల్రెడ్డి మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై జగదీశ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అన్నారు.వెంటనే సస్పెండ్ చేసి అనుచిత వ్యాఖ్యలను వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాలరెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,ఉచిడీ బాల్ రెడ్డి,తలారి నర్సింలు, తాళ్ళ విజేయ్,యూత్ అధ్యక్షులు రంజాని నరేష్,ఎన్ ఎస్ యూ ఐ మీరుదొడ్డి భాను,తాడేపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**- ఎస్పీని శాలువాతో సన్మానించి మొక్కను అందజేసిన కనమేని చక్రధర్ రెడ్డి**

**సూర్య,ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ మహేష్ బి.గీతే.ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ,కేసుల దర్యాప్తు, కేసుల్లో నేరస్తులకు శిక్ష అమలు, అక్రమ రవాణా నిరోధం,అసాంఘిక కార్యకలాపాల నిర్మూల,పోలీసు సేవలు మొదలగు అంశాలపై చర్చించారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు కో కన్వీనర్ కనిమేని చక్రధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి,జూపల్లి రాజేశ్వర్ రావు, పొన్నం లక్ష్మణ్ గౌడ్,మందాటి తిరుపతి యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం బదనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు.20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. అనంతరం మెమొంటోళ్లు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి సురేందర్ రెడ్డి వెంకటరమణ రాజ్ బహదూర్ లక్ష్మీనారాయణ. గంగాధర్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి డబల్ రోడ్డుకు నిధులు మంజూరి చేయండి..

**- రోడ్డు మంజూరి చేయకపోతే హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష..**

**- శివసేన పార్టీ జిల్లా ఇన్చార్జి గౌటే గణేష్**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి నుండి శిలాజి నగర్ వరకు 4కిలోమీటర్లు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాలు మారిన కొత్తపల్లి డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేయడం లేదని వెంటనే డబల్ రోడ్డు మంజూరు చేయాలని శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి గౌటే గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ గత ప్రభుత్వంలో కాలయాపన చేయడం తప్ప చేసింది ఏమీ లేదని ఆరోపించారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ నాయకులకు పలుమార్లు విన్నవించిన కనువిప్పు కలగడం లేదన్నారు. డబల్ రోడ్డు కొరకు గ్రామస్తులు యువకులతో ధర్నాలు నిరసనలు దీక్షలు పాదయాత్రలు చేసిన ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. డబల్ రోడ్డు మంజూరి చేయకపోతే త్వరలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్ష చేస్తానని గౌటే గణేష్ హెచ్చరించారు.

## ప్రజలు లెఔట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజలు లెఔట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల గోవింద్ పల్లిలో 35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి కి ప్రజల అందరి సహకారం అవసరం అన్నారు. పట్టణంలో 14జోన్ల 121 సర్వే నంబర్ మార్పుతో చట్టబద్ధ అనుమతులు వస్తున్నాయి.గోవింద్ పల్లి వాగు పై 4.5 కోట్ల తో వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరుకు ప్రపోజల్ పంపడం జరిగిందని తెలిపారు.2 కోట్ల తో మోతే చెరువు పునరుద్ధరణ నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్,గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ లు స్వప్న రాజేశ్వర్ రెడ్డి, జుంభర్తీ శంకర్,మాజీ కౌన్సిలర్ కొలగాణి ప్రేమలత సత్యం, ఎంపీడీవో వాసవి, గట్టు సతీష్,కస్తూరి శ్రీనివాస్, గుడాల రాజేష్,దయాళ్ శంకర్, మల్లారెడ్డి, రమేష్, బెజ్జంకీ లక్ష్మణ్,వీరబత్తిని శ్రీనివాస్,ప్రభాత్,శరత్ రావు,భిక్షపతి, ప్రవీణ్ రావు,వార్డు,ఏఈ అజయ్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మల దగ్ధం.

**- ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నేతల ఆందోళన**

**సూర్య గంభీరావుపేట**



బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెసిఆర్ కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలను ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోమిరి శెట్టి తిరుపతి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి దగ్ధం చేశారు.మండల కేంద్రంలోని తెలంగాణ స్తూపం వద్ద కాంగ్రెస్ నేతలు ఆందోళన చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి భర్తరఫ్ చేశారని లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వస్తే కెసిఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని, దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేశాడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు పద్ధతి మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి నాయకులు గౌరీ శంకర్ ఓరగంటి నర్సింలు ప్రసాదరావు భూమరాజం పరుశరాములు నాగరాజుగౌడ్ సురేష్ సురేష్ లచ్చయ్య రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ ను అవమానించినందుకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, హరీష్ రావుల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద స్పీకర్ పై జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత స్పీకర్ను అవమానపరిచేలా బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడారని ఆరోపించారు. స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలకు జగదీశ్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కాముని వనిత ,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుమాల స్వరూప, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కార్యదర్శి మ్యాన ప్రసాద్, రాష్ట్ర నాయకులు గడ్డం నరసయ్య, చక్రధర్ రెడ్డి,పట్టణ పార్టీ నాయకులు సుర దేవరాజ్, ఆకునూరి బాలరాజు, గోనె ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**



ప్రజా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ: పది లక్షల 77వేల విలువ గల 28 ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ: 10 లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల కు సమన్యాయం జరుగుతుందని తెలిపారు.ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురికి ఎల్ వో సి చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూండ్ర నారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజు , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, చెదలు సత్య నారాయణ, వెగ్యరపు శ్రీహరి, ఆకుల సంతోష్, రాధ కృష్ణ, జవ్వాజి చౌదరి, జవ్వాజి రవి, అర్జున్ గౌడ్,పులి హరి ప్రసాద్, వెర్దినేని లింగారావ్, న్యావనంది శేఖర్, ఆకుల శంకర్, బజాజ్ మహేష్ తదితరులు ఉన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




# కన్నుల పండుగగా మల్లన్న బోనాల జాతర

## - లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

### - మల్లన్న నామస్మరణతో మారుమ్రోగిన పెద్దాపూర్



**సూర్య మెట్‌పల్లి:-**

భక్తుల పాలిట కొంగుబంగారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండల పెద్దాపూర్ మల్లన్న బోనాల జాతర కన్నులపండువగా జరిగింది. లక్షలాది బోనాలతో భక్తులు తరలివచ్చి.. స్వామి వారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి యేటా హెూలీ తర్వాత వచ్చే మొదటి ఆదివారం ఇక్కడ బోనాలు తీయడం ఈ ఆలయ ప్రత్యేకత. తెలంగాణలోనే అతి పెద్ద జాతర.. సమ్మక్క సారక్క జాతర తర్వాత ఉత్తర తెలంగాణలోనే అతిపెద్దదైన పెద్దాపూర్ మల్లన్న బోనాల జాతర వైభవంగా జరిగింది. పెద్దాపూర్ లో కొలువైన మల్లన్న స్వామి బోనాల జాతరను గత 35 ఏళ్లుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. హెూలీ పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం రోజున మల్లన్న స్వామికి బోనాలు తీయడం ఇక్కడ ఆనవాయి తీగా వస్తోంది. ఈ వేడుకలను శనివారం నుంచి సోమవారం(మార్చి 14 నుంచి 16) వరకు మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. కమనీయం.. బోనాల ప్రదక్షిణం భక్తులు వేకువ జామున్నే ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు గొర్రెపిల్లాలను కానుకగా సమర్పించి కొత్త కుండలో బెల్లంతో బోనం వండి సుమారు లక్షకు పైగా బోనాలను మల్లన్న స్వామికి సమర్పించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. లక్ష బోనాలతో.. మహిళలంతా గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు కనువిందు కలిగించాయి. డప్పు చప్పుళ్లు, శివశక్తుల పూన కాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలతో ఆలయ ప్రాంగణం హెూరెత్తింది. శివశక్తుల పూనకాలను, పూనకం వచ్చిన పూజారిని చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. బోనాల అనంతరం రథోత్సవ కార్యక్రమం నిర్వహించగా రథోత్సవాన్ని తొలగించేందుకు భక్తులు బారులు తీరారు.



పెరుగుతున్న రద్దీ...మల్లన్న బోనాల జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా.. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భారీగా తరలివచ్చిన జనంతో పెద్దాపూర్ గ్రామం కిటకిటలాడింది. ప్రతి సంవత్సరం స్వామి సన్నిధికి భక్తులు పెరుగుతున్నారే తప్ప తగ్గడం లేదని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.మల్లన్నను వేడుకుంటే కష్టాలు తీరుతాయనే నమ్మకంతోనే పెద్ద ఎత్తున తరలివస్తున్నారని పేర్కొన్నారు. రద్దీ కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మొక్కులు చెల్లించుకున్న విప్, ఎమ్మెల్యే... పెద్దాపూర్ మల్లన్న జాతరలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు మల్లన్న స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే సంజయ్ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో భక్తులకు వాటర్ బాటిల్స్ అందజేశారు.కోరిన కోర్కెలు తీరుస్తూ అందరినీ చల్లంగా చూడాలని మల్లన్నను కోరుకున్నట్లు వారు తెలిపారు.



# విద్య అభివృద్ధికి కోసం ప్రత్యేక కృషి చేస్తా..!

### -ఎడ్యుకేషన్ హబ్ గా జగిత్యాల - జగిత్యాల ఎంఎల్ఏ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం ఉప్పుమడుగు గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 3కోట్ల 25 లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణా నికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎడ్యుకేషన్ హబ్ గా జగిత్యాలను తీర్చిదిద్దడం జరుగుతున్నదని. జగిత్యాల కు ఎస్సీ ఉమెన్స్ డిగ్రీ కళాశాల మంజూరు తో 240 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.జగిత్యాల ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో 5 కోట్ల తో అదనపు తరగతి గదుల నిర్మాణానికి పనులు జరుగుతున్నాయనీ,మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ కూడా సాధించడం జరిగిందన్నారు.రాయికల్ కు లైబ్రరీ కూడా



మంజూరు చేయటం జరిగిందని,న్యాక్ కు అనుబంధంగా అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ఏటిసి కేంద్రం కూడా మంజూరు చేశామని,త్వరలో పూర్తి అవుతుందన్నారు.జగిత్యాలకు 200 కోట్ల తో సమీకృత స్కూల్ కాంప్లెక్స్ మంజూరు, నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలకు సైన్స్ ల్యాబ్ కూడా మంజూరు అయ్యాయి అని ఆయన అన్నారు.అన్ని దానాల కన్నా విద్య ధానం మహా దానం అని, దానికి అనుగుణంగా జగిత్యాల నియోజకవర్గం తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల ప్రమోషన్స్,బదిలీల తో విద్యార్థులకు అందుబాటులో ఉపాధ్యాయులు ఉన్నారని,విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.జగిత్యాల కు మెడికల్ కళాశాల,నర్సింగ్ కళాశాల,పోలాస వ్యవసాయ కళాశాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేశాను అని అన్నారు. రాబోయే రోజుల్లో విద్య అభివృధి కి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ రాజ రెడ్డి, జిల్లా విద్యాధికారి రామ్ నాయక్,ఈ ఈ అనిత సింగ్, తహసిల్దార్ ఖయ్యూమ్, మండల పరిషత్ అధికారిని సుష్మ,ప్రిన్సిపాల్ శోభా రాణి, మండల,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం మాజీ సర్పంచ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయండి

### - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.గ్రామ పంచాయతీలో భారీగా నిధులు దుర్వినియోగం అయిన కారణంగా చుక్క గంగారెడ్డి పిర్యాదుల మేరకు లోకాయుక్త న్యాయస్థానం జస్టిస్ సి. వి.రాములు గత డిసెంబర్ 6న జడ్జిమెంట్ జారీ చేశారు. బుగ్గారం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జడ్జిమెంట్ లో ఆదేశించారు. వ్యక్తిగతంగా నిధుల దుర్వినియోగాన్ని పరిశీలించి తగు కఠిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్‌ను లోకాయుక్త జస్టిస్ సి.వి.రాములు జారీ చేసిన ఉత్తర్వులలో ఆదేశించారు.లోకాయుక్త తీర్పు ప్రకారం నిధుల దుర్విని యోగానికి పాల్పడ్డ బుగ్గారం తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత పై క్రిమినల్ కేసు నమోదు చేయుటకు బుగ్గారం మండల పంచాయతీ అధికా రికి ఈనెల 10న జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ క్రిమినల్ కేసులపై తీసుకున్న చర్యల వివరాలను ఏడు రోజులలోగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

**సూర్య పెగడపల్లి**



మండలం లోని బతికెపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ సర్వర్, సయ్యద్ జాకిర్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తాటిపాముల తిరుపతి కుటుంబాలను ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ మంత్రి వెంట పార్టీ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, పార్టీ అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు కోరుకుంటి రాజేశ్వరరావు, తిరుమణి నరసింహారెడ్డి, అందె వెంకటేశం, మడిగెల తిరుపతి, షేక్ షకీల్, మడిగేల మనోహర్, అందె నాగరాజు, తాటిపాముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వెంటనే కల్పించాలి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని రాజారా ంపల్లి గ్రామంలో ఉమ్మడి వెల్గటూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కుమార స్వామి అధ్వర్యంలో రిలే నిరహార దీక్ష ఉధృతంగా కొన సాగుతూ,రెండవ రోజుకు చేరుకుంది.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ పై నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లు కు చట్టబద్ధత కల్పించేవరకు ఉద్యోగాల ప్రక్రియ నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణమే ఎస్సీ వర్గీకరణ కు అసెంబ్లీ లో చట్టబద్ధత కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్ గోడిశేలపేట గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జెల మల్లయ్య , ముంజంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు భూమయ్య శనిగరపు మల్లేష్,అరికిళ్ల రాములు, గోడిశాల రాజేష్, ఎనగందుల మహేష్, తాడూరి సాయి, లింగంపల్లి నవీన్, ఎనగందుల అజయ్, ఎనగందుల వినోద్, ఎనగందుల వంశీ సీనియర్ నాయకులు చొప్పదండి నర్సయ్య, దొనకొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతిపక్షాలు విస్మరిస్తున్నాయి

### - కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే వారికి పని

### - కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి

**సూర్య మెట్‌పల్లి**




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగు తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని ప్రతిపక్ష పార్టీలు విస్మరిస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు. ఆదివా రం స్థానిక పాత్రికేయులకు పత్రిక ప్రకటన ను విడుదల చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కోటి సంఖ్యలో మహిళలు ఈ ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్సులను, పెట్రోల్ బంకులు, ఇతర కొన్ని సంస్థలను మహిళా సంఘాలకే అప్పజెప్పిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు విద్యారంగా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఆర్టిఫిషి యల్ ఇంటలిజెన్స్ అంశంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇప్పించడానికి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఇలా మహిళలు, విద్యార్థులు, కార్మిక కర్షకుల తో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీ నేతలు అనవసరమైన విమర్శలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అనవసరపు విమర్శలు మానుకొని ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వంతో సహకరించాలని హితువు పలికారు.

# కుల సంఘాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు గారు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 01.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కుల సంఘాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూ. 5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రెడ్డి సంక్షేమ సంఘ భవనాన్ని స్థానిక నాయకులు, రెడ్డి సంఘ నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేను రెడ్డి సంఘ నాయకులు శాలువాతో సన్మానించారు. పురోహితులు నిట్టూరి సతీష్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా పెద్ద పెల్లి నియోజకవర్గ అభివృద్ధి నిధులు తీసుకొస్తున్నా మని అందులో కుల సంఘాల అభివృద్ధి కోసం భవనాల నిర్మాణాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజన వేన సదయ్య, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, రెడ్డి సంఘం మండల అధ్యక్షులు వీరారెడ్డి, నాయకులు జూకంటి శిరీష, ఎండి మునీర్, సబ్బని రాజమల్లు, మాదాసి సతీష్, బంగారు రమేష్, రానవేన శ్రీనివాస్, అల్లందేవేందర్, అరెల్లి రమేష్, ఏనగంటి రవి, కాల్వ వేమారెడ్డి, దాసరి నరేందర్, రాజి రెడ్డి,సునీల్ రావు, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి స్విమ్మింగ్ చాలా మంచిది

### -ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆరోగ్యానికి స్విమ్మింగ్ చాలా మంచిదని ఆర్జీ–2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ–2 ఏరియా నిమ్ లో కొంత కాలంగా మరమ్మతుల నిమిత్తం మూసి ఉన్న స్విమ్మింగ్ పూల్ ను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పున:ప్రారంభించారు. మరమ్మత్తులు పూర్తి చేసి, కోతులు రాకుండా మేష్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ ఈ స్విమ్మింగ్ పూల్ ను నిమ్ లో శిక్షణ కు వచ్చే అధికారులు, కాలనీలోని అధికారులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకొనే ఏర్పాటు చేయడమైనదని, వేసవి కాలంలో పిల్లలకు, పెద్దవారికి స్విమ్మింగ్ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, సంస్థకు ఉత్పత్తే కాకుండా సంక్షేమం కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తుందని అన్నారు. ఈ స్విమ్మిం గ్ పూల్ ను అందరూ వినియోగించుకోవాలని వారు అన్నారు. జిఎం బండి వెంకటయ్య స్వయంగా స్విమ్మింగ్ చేసి అధికారులను ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమములో ప్రాజెక్ట్ అధికారి సుంకరి మధుసూ దన్, వకీల్ పల్లి ఏజెంట్ ఎన్.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసిం హారావు, వర్క్ షాప్ ఏజిఎం ఎర్రన్న, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, నిమ్ ఇంచార్జ్ ఎస్ డీఎం హుస్సేన్, సివిల్ డిజిఎం ధనుంజయ, ఓసీపీ–3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, రక్షణ అధికారి సంతోష్ కుమార్, గ్రూప్ ఇంజనీర్ చంద్ర శేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, బేస్ వర్క్ షాప్ ఎస్ఇ జనార్ధన్, సివిల్ ఇఇ లు వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, సర్వే అధికారి ఫణీంద్ర, సివిల్ జెఇ రాధాకృష్ణ, తదితరులు పాల్గోన్నారు.

## పోచమ్మ తల్లి బోనమెత్తిన బిజెపి నాయకులు

### ఏగోలపు సదయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్స వం సందర్భంగా ఆదివారము పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సదయ్య గౌడ్ పోచమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో వర్ధిల్లాలని కోరారు. గౌడ సంఘం అధ్యక్షులు ఇల్లందుల రాములు, సుద్దాల శ్రీనివాస్, ఇల్లం దుల మల్లేశం, బందారపు మల్లయ్య, నారగొని లక్ష్మణ్, బీజేపీ నాయకులు కోడూరి పెద్ద శ్రీనివాస్, నారగొని శ్రీనివాస్, కోడూరి ఆంజనేయులు, బుర్ర ఐలయ్య, కోడూరి బాపు,ఇల్లందుల మల్లేష్, కోడూరి పెద్ద శంకర్, సుద్దాల శ్రీనివాస్, ఇల్లందుల అశోక్, అధిక సంఖ్యలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## డెంగ్యూ తో మహిళ మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మోట్లపల్లి గ్రామానికి చెందిన ఎండి ఆసియా బేగం అనే మహిళ డెంగ్యూ జ్వరంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజుల నుండి హాసియా బేగం కు జ్వరం సోకగా చికిత్స కోసం జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అనంతరం ఇంటికి తీసుకొచ్చారు. శనివారం రాత్రి జ్వరం మరింత తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ రైతుల వ్యవసాయ పనులకు కూలీలను తీసుకువెళ్లి పనులు చేయించేది. ఆసియా బేగం మృతితో కుటుంబ సభ్యులు, రైతులు, మహిళ కూలీలు విషాదంలో మునిగిపోయారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

చివరి ఆయకట్టు వరకు రైతుకు సాగునీరు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం చొప్పదండి మండలం మీదుగా ఉన్న రేవెల్లె కెనాల్ ను ఆయన పరిశీలించారు. అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ సాగునీటి నిర్వహణ, సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. కెనాల్ నీటిపారుదలకు సంబంధించిన లాగ్ పుస్తకాలను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన శ్రీనుబాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ లోని రెనె హాస్పిటల్ లో రామగిరి మండలం నాగేపల్లి కి చెందిన నేరెళ్ళ విజయ్ ను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. నేరెళ్ళ విజయ్ ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాకు వెళ్తొస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా రెనె హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చూడాలని సూచించారు.

## నిరుపేదలకు బట్టలు పంపిణీ

**సూర్య- పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో చెరుకు పద్మజ మహేందర్ రెడ్డి దంప తులు నిరుపేదలకు ఆదివా రం బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మా తల్లిదం డ్రులు చెరుకు సుశీల నరసింహారెడ్డి ల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం గ్రామంలోని వితంతువులు, ఒంటరి మహిళ పురుషులు, వికలాంగులు 80 మందికి చీరలు, పంచెలు అందించామని తెలిపారు. అలాగే ఇటీవల ఏలబోతరం చంద్రయ్య మృతి చెందగా వారి భార్య దుర్గమ్మ కు పది వేల రూపాయలు అందించారు.

## విద్యార్థులకు పెన్నులు అందజేత

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం లోని సుల్తానా పూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు శనివారం శ్రీనివాసులు సేవా సంస్థ వ్యవస్థా పక అధ్యక్షులు ఉట్లూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు 50 వేల పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్ర చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తాలో ఎస్.ఎస్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. వేసవికాలంలో బాటసారిలకు తాగునీరు అందించడం ఒక గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కట్టెకొల్ల ఓదేలు–లక్ష్మి, కట్టెకొల్ల వాసు– సాత్విక, కట్టెకొల్ల సాయి, తన్నీరు ప్రదీప్, మేకల రాంచందర్, సారంగపాణి, రఘు గౌడ్,పిట్ల రాజయ్య, ఎదుల సది,శంకర్, ఐలవేన చందు,ప్రసాద్ పాల్గొన్నారు.

## కేటీఆర్ - జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం

**సూర్య, సెంటినరీ కాలనీ**



దళితులను కించపరిచే విధంగా మాట్లాడారని ఆరోపిస్తూ కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, అలాగే మరో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్యాల తిరుపతి, ఎండీ.ముస్తాక్, ఎం.ఏ.రఫీక్, ఎండి. ఇంతియాజ్, నగునూరి నర్సయ్య గౌడ్, రాజు రెబల్, సయ్యద్ ఏక్బాల్,మల్యాల మహేష్ గౌడ్, మహమ్మద్ యూసుఫ్ లల్లూ, పంజా సాయిరాం గౌడ్, సోప్పరి సంతోష్ కుమార్, దాసరి రామస్వామి, చాట్ల రాయమల్లు, చాట్ల గట్టయ్య, గెల్లు లింగయ్య తో పాటు పాల్గొన్నారు.

## జూలపల్లి మల్లన్న ఆలయంలో పట్నాలు...బోనాల జాతర

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గల పర్వతాల మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి పట్నాలు వేసి బోనాలు పోసి మొక్కులు చెల్లించారు. మల్లిఖార్జున స్వామి ఆలయ నిర్వాహకులైన ఎలబోయిన వంశీయుల ఆధ్వర్యంలో ఇక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ ఎలబోయిన కుమార్, వైస్ చైర్మన్ ఎలబోయిన అమ్మక్క తిరుపతి, చిన్న తిరుపతి, శ్రీశైలం చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాల కుమార్, మల్లేష్ లతో పాటు ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అధికారం పోయాక మతి స్థిమితం లేకుండా వ్యవహరిస్తోంది

## -స్పీకర్ పైన చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్

**సూర్య, ఇల్లందకుంట**

శాసన సభలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రోద్భలంతో స్పీకర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ ఎం.ఎల్.ఎ జగదీశ్వర్ రెడ్డి, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారం లేకుండా ఉండలేక పోతుందని, బిఆర్ఎస్ 10 సంవత్సరాల రాబందుల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, బిఆర్ఎస్ అన్యాయాల అక్రమాల నుంచి తెలంగాణను విముక్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు ప్రజలు అవకాశం ఇచ్చారన్నారు. అయితే దీనిని బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని. ప్రజా నిర్ణయాన్ని స్వాగతించి అభివృద్ధిలో కలిసి రాకుండా నిత్యం శాపనార్థాలు పెడుతూ అబద్ధాలతో రాష్ట్రాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా గవర్నర్



ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో స్పీకర్ ని సైతం హేళన చేస్తూ, ఏకవచనంతో దూషిస్తూ సభను, స్పీకర్ ని అవమానిస్తున్నారన్నారు. వీళ్ళ ఆగడాలను తెలంగాణ సమాజం గమనిస్తుందని, బిఆర్ఎస్ పార్టీకి అధికారం తప్ప ఇంకో లక్ష్యం లేదని, ప్రజలంటే గౌరవం లేదని, రాజ్యాంగ వ్యవస్థలంటే నమ్మకం లేదని, రాజ్యాంగ బద్ధంగా ఉన్న స్పీకర్ అంటే కనీస గౌరవం లేదన్నారు. ఈ రకంగా కేవలం అధికారం కోసం సభలో, బయట ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ వారి పైశాచిక ఆనందాన్ని పొందే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే మొద్దు నిద్ర వీడాలని, ఫామ్ హౌజ్ నుంచి బయటికి రావాలని, ఈ విధంగానేనా మీ ఎమ్మెల్యేలకు తెలంగాణ భవన్ లో సమావేశం పెట్టి ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులుగా పని చేయండని హిత బోధ చేశారా అని కెసీఆర్ ని అడుగుతున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఇలాంటి కుయుక్తుల్ని, కపట నాటకాలను ఆడుతుందని, వాటిని ఆపకపోతే కాంగ్రెస్ పార్టీ సైనికులుగా బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పే కార్యక్రమాలను తీవ్ర తరం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివ కుమార్, మీస రాజయ్య, గంగారపు మహేష్, కనుమల్ల సంపత్, మారపెల్లి ప్రశాంత్, కారింగుల రాజేందర్, దంశాని తిరుపతి, వెంకటేష్, గొడిశాల పరమేశ్వర్, మరపెల్లి రమేష్, రావుల ఎల్లయ్య, గోలి కిరణ్, పెరుమాండ్ల రవి, మారపెల్లి వేణు, గూడేలు ఓదెలు, మూడెత్తుల మల్లేష్, బొమ్మ శ్రీనివాస్, పెద్ది అభి, మూడెడ్ల రమేష్, రెడ్డి సారంగం,ఉప్పల ఐలరెడ్డి, బండి మల్లయ్య, బండి రాజశేఖర్, ఉప్పల మల్లారెడ్డి, గురుకుంట్ల స్వామి, గురుకుంట్ల రాజేందర్, కుమారస్వామి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులు విడుదల చేయాలి

## - బిఎంఎస్ పథకం నిర్వహిస్తున్న పాఠశాలలపై ఆర్థిక భారం- బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్

**సూర్య కొత్తపల్లి..**

ప్రత్యేక వర్గాలకు చెందిన పేద విద్యార్థుల కోసం రూపొందించిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం అమలు చేస్తున్న పాఠశాలలకు వెంటనే నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు జక్కనపల్లి గణేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 180 పాఠశాల లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద మొత్తం 25 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షి యల్, నాన్ రెసిడెన్షియల్ విద్యను అందిస్తున్నా రన్నారు. ఈ పథకం ద్వారా అణచివేతకు గురైన వర్గాల కుటుంబాలకు చెందిన వారు, తమ కుటుంబాల్లో తొలితరం చదువుకుంటున్న వారు, ఎక్కువ మంది జోగిని వ్యవస్థకు గురైన వారి పిల్లలు, వ్యవసాయ కూలీల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. పేద విద్యార్థులకు లబ్ధి చేకూర్చే ఇలాంటి పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం బాధాకర మన్నారు. రెసిడెన్షియల్ తరహాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు వారి పరిధికి మించిన ఆర్థిక భారం పడుతుంది అన్నారు. ఇప్పటికీ రెండు సంవత్సరాల బకాయిలు సుమారు 200 కోట్ల రూపాయలు విడుదల చేయాల్సి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో వున్న ప్రజా ప్రతినిధులు తమకు అనుకూలంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ యాజమాన్యాలకు 50 కోట్ల రూపాయలు మంజూరు చేయించారన్నారు. మరికొన్ని పాఠశాలలకు ఇంకా 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాల్సి ఉందనీ, త్వరితగతిన మిగతా నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో చదువుతున్నది ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులే కాబట్టి ఇలాంటి తారతమ్యాన్ని చూపించడం చాలా బాధాకరం అన్నారు. ఇది విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటిదని, విద్యావ్యవస్థలో అవాంతరాలు కలిగించకుండా పరిపాలనను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు.

# తల్లిదండ్రులను పోషించని కొడుకులు,కోడళ్లకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల అర్బన్**

కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షు డు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసి యేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగో గులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసి యేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయో వృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన సానగిరి



దేవయ్య, సావిత్రమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను వారి ఇద్దరు కుమారులు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,మెట్ పల్లి మండల కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో నివసిస్తున్న వృద్ధ తల్లిదండ్రులు కేసెట్టి మల్లేశం, రుక్కమ్మ లను జగిత్యాల లోనే వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని , కోరుట్ల మండల కేంద్రానికే చెందిన కుంబాల బాలయ్య,సత్యమ్మ ల ను వారి కుమారుడు నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్నప్పటికీ పోషించడం లేదనే కారణంగా ,అలాగే ,కొడి మ్యాల,ధర్మపురి ,రాయికల్,,వెల్కటూర్ మండలాలకు చెందిన వృద్ధ తల్లిదండ్రులు సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాశ్ రావు, బైరి రాధ, కరుణ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు, కోడళ్లకు ,కూతుర్లకు ఆదివారం కౌన్సెలింగ్ ఇవ్వడం తో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తా మని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని నోటరీ అఫిడవిట్ పై ఒప్పంద పత్రాలు రాసిచ్చారు.కౌన్సెలింగ్ కు వచ్చిన ఆ వృద్ధతల్లిదండ్రులకు, కొడుకులకు, కోడళ్లకు హరి ఆశోక్ కుమార్ భోజన సదుపాయాలు కల్పించారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**.సూర్య కొత్తపల్లి.....**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కొత్తపెల్లి



మండలంలోని ఎలగందల్ ఎక్స్ రోడ్ వద్ద దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, నాయకులు కొక్కు సందీప్ గుండా మల్లేశం దుర్గా అంజయ్య ఆరె మల్లేశం శ్రీనివాస్ గౌడ్ బత్తిని గణేష్ చంద్రయ్య సుంకరాజు గొట్టే రవి ఎల్లండి ప్రతాప్ చంద్రశేఖర్ సత్యనారాయణ బోనాల లక్ష్మణ్ బోనాల సంతోష్ గిర్ర రమేష్ కాడె ప్రశాంత్ ఎన్ ప్రశాంత్ పి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన విధంగా ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టే కోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చి ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

**సూర్య జమ్మికుంట**



విలేకరుల సమావేశం పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆ నాయకులు తట్టుకోలేక పోతున్నారని కాంగ్రెస్ పార్టీ నియమించిన దళిత స్పీకర్ ను ఏకవచనం తో మాట్లాడి కించపరిస్తే జగదీశ్వర్ రెడ్డి ని సమర్థించడం అవివేకమన్నారు బీసీ కులగణన చేసి రాష్ట్రం లోని బీసీ లకు మేలు చేయాలని చేస్తుంటే అడ్డుకోవడం సరికాదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని, కుటుంబ సభ్యులను దూషిస్తూ వీడియోలు పెట్టించడం హేయమైన చర్యగా అభివర్ణించారు పాడి కౌశిక్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ని 3 లక్షల కుక్కలకు నాయకడని అనడం సరికాదని, నిన్ను నీ వెంట ఉన్న ప్రజా ప్రతినిధులను ఏమని పిలవాలని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవా లని, పిచ్చి పిచ్చి గా మాట్లాడితే ఊరుకునేది లేదని, నియోజక వర్గం లో తిరగాలంటే జాగ్రత్తగ మాట్లాడాలని, హెచ్చరిచారు. సమావేశంలో జమ్మికుంట మండల అధ్యక్షులు పరుశరామరావు ,వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మెన్ సత్తి రెడ్డి ,ఇల్లందకుంట మాజీ మండల అధ్యక్షులు రామా రావు దిడ్డి రాము వంగ రామకృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీక్షిత్ గౌడ్,సూర్య,ముద్దమల్ల రవి,కోడెం రజిత,తోట స్వప్న,గొడుగు మానస, కోడెం శ్రీను,తిరుపతి రెడ్డి,గడ్డి శ్రీను, శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలకు జగిత్యాలలో కాంగ్రెస్ నిరసన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ సమావేశాల్లో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. స్పీకర్ ను అగౌరపరిచిన జగదీశ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ శంకర్,మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్, బింగి రవి, దుర్గయ్య,యూత్ నాయకులు గుండ మధు, రఘువీర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మన్సూర్ అలీ, స్వామి రెడ్డి, మొగిలి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ మాజీ మంత్రుల దిష్టి బొమ్మల దగ్ధం

**సూర్య - కథలాపూర్**



భారస మాజీ మంత్రులు కేటిఆర్, జగదీష్ రెడ్డి ల దిష్టి బొమ్మలను మండల కేంద్రంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో దగ్ధం చేశారు. అత్యున్నత పదవిలో ఉన్న దళిత బిడ్డ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అహంకారపూరితంగా మాట్లాడిన జగదీష్ రెడ్డి , ఆయనకు వత్తాసు పలికిన కేటీఆర్ లు వెంటనే దళిత జాతికి బేషరతు గా క్షమాపణలు చెప్పాలని నినాదాల చేశారు.ఈ కార్యక్రమంలో నాగరాజు , అజీమ్, చెదలు సత్య నారాయణ, న్యావ నంది శేఖర్, వర్ధినేని లింగరావ్, ఆకుల శంకర్, పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# క్రీడలతో నాయకత్వ లక్షణం పెరుగుతుంది

## -ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్:**




క్రీడలు స్నేహభావాన్ని, నాయకత్వ లక్షణాన్ని పెంపొందిస్తాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీనియర్ హాకీ క్రీడాకారుడు మోట పోతుల రమేష్ స్మారక తెలంగాణ రాష్ట్ర 8 వ సీనియర్స్ అంతర్ జిల్లా హాకీ పోటీలు ప్రారంభ మయ్యాయి. ఈ క్రీడలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ హుజురాబాద్ అంటేనే హాకీ అని, ఈ క్రీడా మైదానం నుండి ఎంతో మంది రాజకీయ నాయకులు బయటికి వచ్చారని అన్నారు. హుజురాబాద్ లో ఎన్నో హాకీ టోర్నమెంట్స్ నిర్వహించారని, హుజురాబాద్ నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించారని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, అప్పుడే విజయం, అపజయం అనే మాటలు గుర్తుకు రావని అన్నారు. జిల్లా క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాను విజయపథంలోకి తీసుకొని వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ రవీందర్ సింగ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరి తోట రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్, హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, హాకీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సర్దార్ సురేందర్ సింగ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సర్దార్ కళ్యాణి సింగ్, సీనియర్ క్రీడాకారులు సమ్మయ్య, రవీందర్, చింత శ్రీనివాస్, నల్ల బాలరాజ్, లక్ష్మీ నారాయణ, టి. శ్రీనివాస్, ఆరెల్లి రమేష్, సాయి కృష్ణ, బి. తిరుపతి, పిటి శ్యాం సుందర్, ప్రభాకర్, కరీంనగర్ జిల్లా జట్టు కోచ్ మాటూరి రాజేష్, మేనేజర్ మోటపోతుల వినయ్, రాజేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### - మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకే రవిశంకర్ అన్నారు. ఉప్పరమల్యాల గ్రామం లో ప్రీమియం లీగ్ సీజన్ 6 స్పాన్సర్ చేసిన బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ఫైనల్లో విన్నర్స్, రన్నర్స్ కు బహుమతి ప్రధానోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వాన్ని కలిగి ఉంటార న్నారని అన్నారు. క్రీడాకారులకు బొల్లాడి శ్రీనివాస్వ రెడ్డి తో కలిసి న్నర్స్బ పిల్లి మహేష్టీం 8వేలు, బొల్లాడి శసాయి రెడ్డి టీం రన్నర్ కు 5వేలు అంద జేశారు కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ ప్రెసిడెంట్ మేచినేని నవీన్ రావు, మాజీ సర్పంచ్ లు కంకణాల విజేందర్ రెడ్డి, జోగు సాగర్, ఆదిమల్లు రామిడి సురేందర్ కుమార్, ఆకుల మధుసూదన్ మామిడి పల్లి అఖిల్ నాయకులు పాల్గొన్నారు

## ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేత

**సూర్య, వీణవంక:**



చికిత్స పొందుతున్న బాధితునికి ఆలయ ఫౌండేషన్ మార్గ దర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ని అందజేసి దాతృత్వాన్ని చాటుకు న్నారు. వివరాల ప్రకారం....

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో నామని రాజయ్య అనే రైతు అనారోగ్యాని కి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆక్సిజన్ కాన్సెంట్రే టర్ అవసరం ఉండగా ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆదివారం ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ను అందజే శారు. నామని రాజయ్య కుటుంబ సభ్యులు నరహరి ఐఏఎస్ అధికారి కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. గత 8 సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలో విద్యా, వైద్యం, ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉండి జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం గొప్ప సంకల్పం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, నామని విజేందర్, నామని రమేష్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో రాణించిన ఆమని

### - ప్రశంసించిన ప్రముఖులు

**సూర్య కరీంనగర్ టౌన్**



ఇటీవల కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో జరిగిన 49వ జాతీయస్థాయి సీనియర్స్ యోగాసన చాంపియన్షిప్ లో 5వ స్థానం కైవసం చేసుకున్న జాపతి ఆమని ని సన్మానించిన డాక్టర్ దారం రఘురామన్. కరీంనగర్లో ఆదివారం రోజున ఆయన మాట్లాడుతూ ఆమని స్ఫూర్తిగా తీసుకొని ఉమ్మడి జిల్లాలోని యోగ క్రీడాకారులు జాతీయస్థాయిలో పథకాలు సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి మరియు జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్య క్షులు కన్న కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. అదే మాదిరిగా యోగా శిక్షకులు వావిలాల కిష్టయ్య, గుంటి రామకృష్ణ, పి. మల్లేశ్వరి లు మాట్లా డుతూ ఆమని క్రమశిక్షణతో కూడిన కఠోర సాధన చేసి అనతి కాలంలోనే జాతీయస్థాయిలో స్థానం పొందడం గర్వకారణమని తెలిపారు.

## ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**సూర్య, వీణవంక**



గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఏకవచనంతో సభ నీ సొంతం కాదు అంటూ మాట్లాడి గౌరవ స్పీకర్ స్థానాన్ని అగౌరపరిచిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘు పాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మాజీ మంత్రులు కేటిఆర్, జగదీష్ రెడ్డి ల దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ స్థానాన్ని అగౌరపరిచిన జగదీష్ రెడ్డి మాట్లాడిన మాటలే నిదర్శనం అని, గౌరవ ప్రధానమైన స్థానం స్పీకర్ స్థానం అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాం గపు స్థానమని, ఆ స్థానాన్నే అగౌరపరిచిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, దాసరపు లక్ష్మణ్, పర్లపెల్లి రమేష్, గెల్లు శ్రీనివాస్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు మాదాసి సునీల్, ఎండి. రషీద్, మధుకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, ఓరం శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, మధుసూదన్, లక్ష్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

### -సిఐటియు

**సూర్య, హుజురాబాద్:**



కార్మికులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ కార్మికుల వేతనాలను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ఇచ్చిందని, కానీ అమలకు మాత్రం నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటిన ప్పటికి హామీ మాత్రం అమలు జరగలేదని అన్నారు. రెండు నెలలుగా వేతనాలు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించక పోతే సిఐటియు పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొమురయ్య, ఉపాధ్యక్షులు ఆకునూరి సుధాకర్, మొగిళి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల ఫ్లెక్సీల దహనం

**సూర్య, హుజురాబాద్**



అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అమర్యా దగా మాట్లాడినందుకు నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల ఫ్లెక్సీలను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతల వైఖరిని వారు ఖండించారు. ఈ కార్యక్రమ ంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, పుల్ల రాధ, సొల్లు బాబు, మిడిదొడ్డి రాజు, సందమల్ల బాబు, ఆలేటి సుశీల, ఎర్ర రమేష్, బండారి సదానందం, దుబాసి బాబు, జుపాక సంపత్, గడ్డం రాఘవేంద్ర, గంటా కిరణ్, మేకల రాజు కుమార్, సందీప్, ఉమాపతిరావు, తాళ్ళపెల్లి రమేష్, తిరుపతి, ఎండి. రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటీఆర్,జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు దహనం

**సూర్య కరీంనగర్ టౌన్**



బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తు న్నందున పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అహంకారంగా ప్రవర్తిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్,జగదీశ్ రెడ్డిల దిష్టి బొమ్మలు ఇందిరా చౌక్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అసెంబ్లీ ఇంచార్జ పురుమల్ల శ్రీనివాస్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభా మర్యాదను మంటగలిపారని గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని ఆనాడు సిరిసిల్ల నియోజక వర్గం నేరెళ్ల గ్రామ దళిత కుటుంబానికి చెందిన వారు ఇసుక లారీల టైర్ల కింద పడి మరణించితే ఆకుటుంబాలను పరామర్శించ డానికి మరియు ఆనాడు పోలీసుల ద్వారా థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఇబ్బందులకు గురి చేసిన దళిత కుటుంబాలను పరామర్శించడానికి మీరా కుమార్ నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేశారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దళిత నాయకున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారని ఇలా అనేక రకాలుగా దళితుల పట్ల బిఆర్ఎస్ నాయకులు అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా వారి దిష్టి బొమ్మలు దహనం చేశామని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఆకారపు ఆకారపు భాస్కర్ రెడ్డి,కర్ర రాజశేఖర్,గడ్డం విలాస్ రెడ్డి,సమద్ నవాబ్,దండి రవీందర్,గంట శ్రీనివాస్, మేకల నర్సయ్య ముక్క భాస్కర్,బొబ్బిలి విక్టర్, కుర్ర పోచయ్య, ఆస్తపురం రమేష్,షభానా మహమ్మద్,జిడి రమేష్, జ్యోతిరెడ్డి,నెల్లి నరేష్,ఊరడి లత,రజితా రెడ్డి, మహాలక్ష్మి,సలీమొద్దిన్, కీర్తి కుమార్,జూపాక సుదర్శన్,అనిల్ కుమార్,వాడి వెంకట్ రెడ్డి,ఉప్పరి అజయ్, మాసుం ఖాన్, బషీర్ మహమ్మద్ భారీ, నదీం, ఖలీల్, జమీల్, లక్ష్మణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుకు అసదుద్దీన్ ఒవైసీనీ ఆహ్వానించిన గులాం అహ్మద్ హుస్సేన్

**సూర్య కరీంనగర్ టౌన్**



ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ని హైదరాబాద్ దారుస్సలామ్ లో, ఆదివారం ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా త్వరలో కరీంనగర్ పట్టణంలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే దావాతే ఇఫ్తార్ విందుకు హాజరుకావాలని గులాం అహ్మద్ హుస్సేన్ ఆహ్వానించారు. దీంతోపాటు రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన కరీంనగర్ పట్టణానికి సంబంధించి సమకాలిన, రాజకీయ, సామాజిక అంశాలను, నగరంతోపాటు వెళ్లిన గ్రామాల్లో పార్టీ నిర్మాణం పార్టీ పటిష్టత బలోపేతం వంటి అంతర్గత విషయాలను ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికీ చెందిన గోగులకొండ రాఘవాచారి(54) అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం ఇటీవల ఇళ్లు కట్టగా 20 లక్షలు వరకు అప్పు చేసాడు. ఇతనికి వెల్డింగ్ షాప్ ఉండగా అది సరిగా నడవక పోవడంతో అప్పులు పెరిగి పోయాయి. ఈ నేపథ్యంలో కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగలేక జీవితం పై విరక్తి పుట్టి ఈ నెల 5న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చెయ్యగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరువాత మేరుగైన చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ హైదరాబాదు కి తరలించారు. అక్కడ ఆరోగ్యం మెరుగు పడగ డిశ్చార్జ్ అయి ఇంటికి తీసుకొని రాగా రెండు రోజులు బాగానే ఉన్నాడు. ఈ నెల 16 న మల్లీ ఆరోగ్యం క్షీణించగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించగా చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున 02:00 గంటల ప్రాంతం లో రాఘవాచారి మరణించాడు. మృతునికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య గోగులకొండ తార పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేసారు.

# మురుగు నీరు వెళ్లేందుకు కాల్వ ఏది..?

## - ఇబ్బందులు పడుతున్నా ప్రజలు - పరిష్కారం చూపాలని వేడుకోలు..

**సూర్య మెట్‌పల్లి:-**
మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధి 9వ వార్డు రాంనగర్ కాలనీలో విస్డాం స్కూల్ ముందు మురుగు అస్తవ్యస్తంగా తయారైంది. కాలనీలో దాదాపు ముప్పై కి పైగా గృహాలు ఉండగా మురుగు కాలువ లేకపోవడంతో ఇండ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో డ్రైనేజ్ నీరు నిలిచి చెత్తా చెదారం పేరుకుపోవడంతో దోమలకు ఆవాస కేంద్రాలుగా మారాయి. ఇళ్ల ముందు చెత్త కుప్పలుగా ఉండటంతో వీటికి ఆనుకొని ఉన్న ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజుల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడం వల్ల,మురుగు నీరు వెళ్ళడానికి కాలువ లేకపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు దోమల బెడద అధికంగా ఉన్నాదని, దోమకాటుకు ఎప్పుడు ఏ రోగం సోకుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కరించాలని మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.





### ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు

**- మిట్టపల్లి రాము. స్థానికుడు**



మురుగు కాలువ వ్యవస్థ లేకపోవడంతో ఇండ్ల మధ్య ఖాళీస్థలం లో మురుగు నీరు నిలిచి చెత్త పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు

# నయనానందంగా వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవం, డోలోత్సవం

## - స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

## - ఏడు కొండలవాడా వెంకటరమణ - గోవిందా గోవింద నామ స్మరణలతో మారుమోగిన బ్రహ్మ పుష్కరిణి

**సూర్య ధర్మపురి:**
దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ధర్మపురి క్షేత్రంలో గత వారం రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తెప్పోత్సవం, డోలోత్సవం కార్యక్రమాన్ని దేవస్థాన ఈఓ సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో దేవస్థాన వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవిరాట్ కు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో స్వామి వారి షేవను మంగళ వాయిద్యముల, వేదమంత్రాల నడుమ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతుండగా దేవాలయ సమీపమున గల కోనేరుకు తీసుకువెళ్లారు. బ్రహ్మపుష్కరిణిలో ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంలో స్వామి వారిని ఆశీనులను చేసి కోనేరు చుట్టూ ఐదు ప్రదక్షిణలు గావించిన అనంతరం భోగమండపంలో ప్రత్యేకంగా పూలతో అలంకరణ చేసిన ఊయలలో స్వామి వారిని ఆశీనులను చేసి డోలోత్సవాన్ని కనుల పండగగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు స్వామి వారిపై బుక్కా గులాలు, కుంకుమ చల్లి తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు చేస్తున్న గోవిందా గోవింద వెంకటరమణ గోవిందా నామస్మరణతో బ్రహ్మ పుష్కరిణి ప్రాంతం పులకించిపోయింది. భక్తులు



క్యూలైన్ల ద్వారా భోగమండపంలో ఆశీనులైన స్వామి వారినీ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ధర్మపురి క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉదయ్ కుమార్ పర్యవేక్షణలో ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, సభ్యులు, అర్చకులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

## - ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రణవ్

**సూర్య, వీణవంక**
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు తెలిపారు. వీణవంక మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు ప్రణవ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, హుజురాబాద్ టౌన్ అధ్యక్షులు కిరణ్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, నల్లగొని సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస యాదవ్, పత్తి సమ్మిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, కొండల్ రెడ్డి, సతీష్ యాదవ్, రజాక్, ప్రశాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో కౌలు రైతు మృతి

## - ఒంటరైన మహిళా - అద్దె ఇంట్లో మృతదేహం.

## - మానవత్వం చాటిన ఇంటి యజమాని

## - చిన్న సహాయం వారి చావు ఖర్చులకు ఎంతో మేలు


**సూర్య,ముస్తాబాద్**
ముస్తాబాద్ కు చెందిన రైతు వరద రాజయ్య గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. మహమ్మద్ అక్రమ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజయ్య పద్మ దంపతులు. దినసరి కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. గతంలో బోర్ వెల్ రిపేరు చేస్తూ రాజయ్య గాయపడగా, రూ. 5లక్షలు అప్పులు అయ్యాయి .రాజయ్య హఠాన్మరణంతో భార్య పద్మ ఒంటరి అయ్యింది. ఇంటి యజ మాని అక్రమ్ మానవత దృక్పథంతో రాజయ్య మృత దేహాన్ని ఇంటిలోనే ఉంచేలా అనుమతించి మానవత్వం చాటుకున్నాడు. ఒంటరిగా మిగిలిన పద్మను మానవతా వాదులు, ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. సహాయం చేయదలచుకున్న వారు 9963865143. ఫోన్ పే,గూగుల్ పే నంబర్ కి పంపగలరని కోరుతున్నారు.



# టీకాలు వేసుకోవడం ద్వారా రోగాలు నివారణ

## - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**
టీకాలు వేసుకోవడం ద్వారా రోగాలు నివారించవచ్చని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 102 లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 28 లక్షల 25 వేల రూపాయల విలువగల చెక్కులను మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి 320 పడకల ఆసుపత్రి మంజూరు అయింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గానికి రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయన్నారు. లింగంపెట్ పల్లె దవాఖానను త్వరలో ప్రారంభం చేసుకుందాం అన్నారు. మెడికల్ కాలేజి ఏర్పాటు తో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుంది. సిఎం సహాయ నిధి చెక్కుల నిరుపేదల కు ఒక వరం లాంటిది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్,మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, నాయకులు నారాయణరెడ్డి, మనోహర్ రెడ్డి,నారపాక రమేష్, చెరుకు జాన్ , గోడిసెల గంగాధర్,సొల్లు సురేందర్, పాక్స్ చైర్మన్ నరసింహారెడ్డి, దుమల రాజకుమార్ ,చెట్పల్లి సుధాకర్,ఆయా మండలాల ,పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు,ఎంపీటీసీ లు,తదితరులు పాల్గొన్నారు.





## శిలాఫలకాలకు అతికివేసిన

# పేపర్లు తొలగించేది ఎవరు

**సూర్య, సెంటినరీ కాలనీ**
ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ నిబంధనలతో శిలాఫలకాలకు పేపర్లు అంటించారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తి అయి 15 రోజులు గడిచిన శిలాఫలకాలకు అంటించిన పేపర్లు తొలగించేది ఎవరు అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. జిల్లా, మండల పంచాయతీ అధికారులు స్పందించి వాటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

**- పివీరావు, సూర్య, సెంటినరీ కాలనీ**

# చొప్పదండి కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్,జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం

**సూర్య, చొప్పదండి**

శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్ రెడ్డి లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ప్రవర్తించిన తీరును నిరసిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్,చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రవర్తించిన



తీరు, వారు మాట్లాడిన మాటలు వారి అహంకారనికి నిదర్శనమన్నారు. దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చోవడాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడం లేదని ఇప్పటికైన వారి ప్రవర్తన మార్చుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, చిలుముల స్వప్న, గర్షకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, వెల్మ కృష్ణారెడ్డి, నల్లాల అఖిల్, గడమల్ల గంగారాం, మారం శ్రీనివాస్ యాదవ్, కట్టెకోల లక్ష్మణ్, చాంద్ పాషా, కొట్టె చందు, రవీందర్ రెడ్డి, రజాక్, జహంగీర్, పాలూరి ప్రసాద్, లింగంపల్లి మల్లయ్య, బత్తిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి సొసైటీ జనరిక్ మందులను వాడండి: 75% ఖర్చు ఆదా చేసుకోండి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ప్రాథమిక రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపులో అవసరమైన అన్ని రకాల మందులను 75% తక్కువ ధరకు కొని లబ్ధి పొందాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు. జనరిక్ మందులకు ప్రాచుర్యం కల్పించే ప్రచార ఉద్యమంలో భాగంగా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జనరిక్ మందుల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్కువ ధరకు మందులు అందించడానికి ప్రారంభించిన పీఎం జనరిక్ ఔషధ యోజన కార్యక్రమాన్ని చొప్పదండి సొసైటీ అందిపుచ్చుకోవడం హర్షణీయం అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవాభావం తో ప్రజలకు మేలు చేకూర్చడానికి గ్రామీణ ప్రాంతంలో మందుల షాపు ఏర్పాటు చేయించిన సొసైటీ ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి,పాలక వర్గ సభ్యులు, సీఈఓ కళ్లెం తిరుపతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు వెల్మ బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఏఎన్ఎం గా మాదేశీ శిరీషా

## - అవార్డు అందజేసిన అదనపు కలెక్టర్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వైద్య రంగంలో విశిష్ట సేవలు చేసిన ఏఎన్ఎం మాదేశీ శిరీషా జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత చేతుల మీదుగా ఉత్తమ ఏఎన్ఎం అవార్డు అందుకున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతే వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిరీషా ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. జగిత్యాల పట్టణంలోని తన పరిధిలో గల అంగన్వాడీ కేంద్రల్లోనీ చిన్నారులకు బాధ్యతగా శిరీషా వ్యాక్సినేషన్ చేస్తూ అందరి మన్ననలు పొందారు. కరోనా సమయంలో ఇంట్లో వాళ్ళే పట్టించుకోని పరిస్థితుల్లో ఏఎన్ఎంగా శిరీషా ప్రజలకు బాధ్యాతయుతమైన వైద్య సేవలు అందించి డాక్టర్లచే ప్రశంశలు అందుకున్నారు. సేవలను గుర్తించిన జిల్లా అధికార యంత్రాంగం ఆదివారం జగిత్యాల జిల్లా కలెక్టరెట్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు అదనపు కలెక్టర్ లత ఆధ్వర్యంలో నిర్వహించగా శిరీషా ఉత్తమ ఏ ఎన్ ఎం అవార్డు అందజేశారు. శిరీషా ను మోతే అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలు స్వాతి లక్ష్మణ్, తోటి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు అభినందించారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఈజీఎస్ 15 లక్షలు మరియు డి ఎం ఎఫ్ టి 10 లక్షలు మరియు ఎస్సీ సబ్ ప్లాన్ 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లకు స్థానిక నాయకులతో కలసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గంట రమేష్, ఎనగందుల ప్రదీప్, అరె సంతోష్, ఆడెపు వెంకటేష్, కలవేనా నరేందర్, బొడ్డుపల్లి అశోక్, సతీష్, సారయ్య గౌడ్, సతీష్ గౌడ్, శంకర్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# కువైట్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## - హైదరాబాద్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



హైదరాబాద్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కువైట్‌లోని మసీదు అల్ ముజైని సాల్మియాలో ఆదివారం ముస్లిం సోదరులకు గ్రాండ్, సాంప్రదాయ వార్షిక ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. హెచ్ఎండబ్ల్యూఏ జనరల్ జాయింట్ సెక్రటరీ అబ్దుల్ కరీం, అతీఖ్ ఉర్ రెహమాన్ పవిత్ర ఖురాన్ పఠనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక ప్రొఫెషనల్ వ్యక్తిలో మాస్టర్ ఆఫ్ సెర్మనీని ప్రదర్శించారు. అధ్యక్షుడు డాక్టర్ నయీమ్ ప్రసంగించి, సభికులను స్వాగతించారు. కుల, మతాలతో సంబంధం లేకుండా విద్య, పేదల అభ్యున్నతికి సంబంధించి తమ సంస్థ చేసిన వివిధ సంక్షేమ కార్యకలాపాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి కువైట్ ఎఫ్ఐఎంఏ అధ్యక్షుడు కరీం ఇర్ఫాన్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. శ్రీ ఎస్థానీ బాషా, డాక్టర్ నాయర్మ్, సంస్థ అధ్యక్షుడు ముజ్తబా క్వాద్రి, డాక్టర్ అర్బాబ్,వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. హైదరాబాద్ నుండి ప్రముఖ వ్యక్తులు హెచ్ఎండబ్ల్యూఏ నిర్వహిస్తున్న కార్యకలాపాలను ప్రశంసించారు. కువైట్‌లోని ఆయిల్ అండ్ గ్యాస్ సీనియర్ సేఫ్టీ ఆఫీసర్, మాజీ జర్నలిస్ట్ జగిత్యాలకు చెందిన ఇబ్రహీం ఇమ్రాన్, సామాజిక కార్యకర్త ఖలీలుద్దీన్ ఖిలా పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం..

## - పంచామృతాలతో స్వామివారికి అభిషేకాలు.

## - ఆలయంలో శాంతి యజ్ఞం

**సూర్య మెట్‌పల్లి:-**

పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకులు,కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు-సరోజమ్మ దంపతులు ఆలయ వార్షికోత్సవంలో యజ్ఞ అర్చకులు నారంబట్ల హరిశర్మ వేదమంత్రోచరణల మధ్య యజ్ఞం, గణపతి, అయప్పస్వామి,సుబ్రహ్మణ్య స్వామి,తదితర మూలవిరాట్ లకు 108 కళశాలతో పంచామృత అభీషేకలు చేశారు. అనతరం యజ్ఞ పుర్ణహుతి చేసీ భక్తులకు తీర్థ ప్రసాదలు అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, అర్చకులు అశోక్ శర్మ, నారంబట్ల భరద్వజ శర్మ,సాగర్ శర్మ, అయ్యప్ప స్వాములు వుజగిరి శ్రీనివాస్, గంగుల వివేక్, అంకతి భరత్ కుమార్, బండారి మారుతి, అయ్యప్పస్వామి ఆలయ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్కేఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా సురేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**


జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కేఎన్ఆర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా గుండ సురేష్ ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన కార్యవర్గ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా సాగి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షునిగా పిల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా సిగిరి రాజేందర్, మామిడిపెల్లి రాజు, కోశాధికారిగా ఎంబారి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా కొడిపెల్లి పురుషోత్తం రెడ్డి, కుసుంబ శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి వేముల శ్రావణ్, కార్యవర్గ సభ్యులుగా గుండారపు రవి, కాలువ రమేష్, ఏనుగుల రమేష్, బొంగోని రామ్మూర్తి, నామ్ శంకర్, మారుపాక రాజేందర్, బెల్లం రాజయ్య, కటుకం హరీష్, సూరినేని శ్రీనివాస్, పురాణం సురేష్ లు ఎన్నికయ్యారు. ఎలక్షన్ ఆఫీసర్స్ గా చల్ల లక్ష్మా రెడ్డి, మేళ్ల రవీందర్ వ్యవహరించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి,

## - గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని మాదాపూర్ గ్రామంలో కోరుట్ల మండల బీఆర్ఏస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, నిర్వహిస్తున్న ఎం పి ఎల్ మాదాపూర్ ప్రీమియర్ లీగ్ ఈరోజు ఫైనల్ లో గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రదానోత్సవం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ఆరోగ్య సమస్యలను దూరం చేస్తుందని ప్రతి ఒక్కరు గెలుపు ఓటమి అనకుండా క్రీడలో ఉత్సాహం చూపిస్తూ రాష్ట్రస్థాయి వారికి ఎదగాలని క్రీడలు ఒక వరమని మన నియోజకవర్గంలో క్రీడాకారులు ఒక వెలుగు వెలగాలని ఎమ్మెల్యే సంజయ్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజేష్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యం లో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ విభాగాలకు చెందిన మహిళలను విప్,ధర్మపురి ఎమ్మెల్యే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత,జిల్లా సంక్షేమ అధికారి డా. నరేష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముత్తారం**

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు. ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయిని రాజనర్సు తల్లిగారైన బోయిని లక్ష్మి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం పిఎస్సిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్న కొమురయ్య, కోటగిరి శ్రీనివాస్, మహ్మద్ హుస్సేన్, చీరాల వెంకటయ్య, గౌరిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### పారమిత ఉన్నత పాఠశాలలో

# ఘనంగా"విరంచి " వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో "విరంచి" అనే పేరుతో వార్షికోత్సవ వేడుకలను ఆదివారం రోజున ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో విధ్యార్థులు చేసిన తెలంగాణ జానపదాలు, రైతులు, సైనికుల యొక్క గొప్పతనాన్ని వివరించే నృత్య ప్రదర్శన, శివ తాండవ ప్రదర్శన, సర్కస్ నాట్య ప్రదర్శన, పుష్ప



నాట్య ప్రదర్శన, పరమానందయ్య శిష్యుల నాటక ప్రదర్శనల వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత ప్రపంచానికి పోటీ పడుతూ, అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుంటూ వారిలో ఉన్న సృజనాత్మకత నైపుణ్యంతో చేసిన ప్రదర్శనలు, ధారాళంగా మాట్లాడిన వైనం, చిన్నారుల ఆత్మ స్థైర్యం అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థులు కాలంతో పోటీ పడుతూ, సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించుకుంటూ, ప్రస్తుత సమాజాన్ని అర్థం చేసుకొంటూ, మారుతున్న టెక్నాలజీని విద్యా విషయాలకు అనుసంధానించుకుంటూ, ఎలాంటి సందేహాలకు తావు ఇవ్వకుండా ముమ్ముందుకు వెళ్లాలని, విద్యార్థుల కృషిని అభినందించి అన్ని రంగాలలో విజయం



సాధించాలని పిలుపునిచ్చారు. ఈ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మకతను, సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించేలా చేస్తుంది అంటూ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి. యస్వి. రమణ, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, శ్రీకర్, శర్మిష్ఠ, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓడేడు గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన

**- మంథని సీఐ రాజు**

**సూర్య ముత్తారం 03**

ఓడేడు గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ముత్తారం ఎస్సై నరేష్. రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఓడేడు గ్రామంలో ప్రజలకు డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సీఐ రాజు ఓడేడు గ్రామంలో ఉన్న శాంతి భద్రతల గురించి తెలుసుకొని మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయంలో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు డయల్ -100 కు కాల్ చేయాలని, దగ్గరలో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది నిమిషాల వ్యవధి లో వచ్చి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. వాహన దారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, చిన్న చిన్న రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల చాలా



మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని అన్నారు. హెల్మెట్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని తెలిపారు. మైనర్స్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. నేర చేదనకు, నేర నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడే సీసీ కెమెరాలను ప్రధాన కూడలిలలో, కాలనీలలో ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు ముందుకు రావాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమచారం అందించి ఎన్సీఆర్పి జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చెయ్యాలని, సోషల్ మీడియా ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాం ద్వారా అడ్వటైజ్మెంట్, ఇన్వెస్ట్మెంట్ స్కీమ్స్ చూసి సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దని అన్నారు. రుణ మాఫీ పేరుతో సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్ లకు స్పందించవద్దని ఏవైనా తక్కువ రేట్లకు వస్తయంటే నమ్మి మోసపోవద్దని, బ్యాంకుల నుండి గానీ, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ నుండి గాని ఫోన్ చేసి మొబైల్ ఓటిపి అడిగితే చెప్పవద్దని, బ్యాంకు వారు ఎప్పుడు ఫోన్ చేసి ఓటిపి వివరాలూ అడగరనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, వాటికి అలవాటు పడిన యువత డబ్బు కోసం నేరాల వైపు వెళ్లి విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని గ్రామంలో ఎవరైనా గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు వాడుతున్న, సరపరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీస్ వారికి సమచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశాల్లో దళిత వ్యక్తి అయిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ని కించపరిచే విధంగా మాట్లాడిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దళితులపై బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గౌరవం, ప్రేమ లేదని అన్నారు. ఎన్నో హామీలు ఇచ్చి దళితులను మోసం చేసిన పార్టీ టీఆర్ఎస్ పార్టీ అని దళితులపై చిన్నచూపు చూస్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను వాళ్ళ అధినేత కేసీఆర్ కచ్చితంగా దళిత బిడ్డలకు క్షమాపణ చెప్పాల్సిన బాధ్యత ఉందని అన్నారు. దళితులను చిన్నచూపు



చూస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండే పోశం మరియు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటం సత్యం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మంథని అసెంబ్లీ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఎల్లె శశిరేఖా రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్, కొప్పుల గణపతి, తీగల సమ్మయ్య, కన్నూరి నరసింగం, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, రామగిరి మండల యూత్ అధ్యక్షులు అవినాష్, నాయకులు మట్ట రాజ్ కుమార్, రామగిరి మండలం మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కెక్కర్ల స్వరూప, పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షుడు కల్వల శంకర్, కొలిపాక సారయ్య, పుల్లెల కొమురయ్య, ఐఎన్టియుసి నాయకులు రామారావు, మచ్చుకుర్తి శ్రీనివాస్, వేగలపు శ్రీనివాస్ గౌడ్, బానోత్ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బంకు మల్లేష్, మోత్కూరి నవీన్, బానోత్ ప్రవీణ్, పంజాల రాకేష్, కుంట చక్రి, నాడెం శీను, తాటి శీను, సెంటనరీ కాలనీ సోషల్ మీడియా పరిసవేన సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య గన్నేరువరం**



మండలంలోని గుండ్లపల్లి రైతు వేదిక లో జిల్లా కేంద్రానికి చెందిన శ్రీ దన్వి న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 500 మంది రోగులకు ఈ శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,వ్యాధిని బట్టి ఉచిత మెడిసిన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు అనిల్ కుమార్ తాటికొండ, టీ వేణుగోపాల్ ఫిజియోథెరపీ పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాన్ని రామిడి కృష్ణమూర్తి, డాక్టర్ కొమురయ్య,డాక్టర్ జగన్ నిర్వహించారు. గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రాజారాంపల్లిలో పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో తెలంగాణ ఆర్య వైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా,వివిధ మండలాల ఆర్యవైశ్య సోదరుల సమక్షంలో , పొట్టి శ్రీరాములు చేసిన సేవలను, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరును అలాగే కొనసాగి ంచాలని వారి సేవలకు చిరస్మరణీయంగా ఉండాలని కొనియాడారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోరాయించు సదాశివ్ సతీష్ ఉమాకర్ వెంకన్న నాగరాజు వెంకటరమణ భాస్కర్ ప్రభాకర్ సంతోష్ రమేష్ రవి కిరణ్ శ్రీనివాస్ డాక్టర్ రామన్న లక్ష్మణ్,సతీష్ రమేష్ పాల్గొన్నారు.

## శ్రీచక్రాలకు ఘనంగా కుంకుమార్చన

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితామాత ఆలయంలో ఆదివారం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే వేడుకలు వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ తీగుళ్ల విషు శర్మ నేతృత్వంలో, ఆలయ ఫౌండరిట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, ఆలయ కమిటీ, ట్రస్టీ సభ్యుల సమక్షంలో వార్షికోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. అమ్మవారిని భక్తులు, సుహాషిణులు దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమ పూజలు చేయగా భక్తుల లలితామాతా నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది.ఆదివారం కొట్నం, శివ పార్వతులకు పంచామృతాభిషేకం, 108 శ్రీ చక్రాలకు కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పం,అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజల సంక్షేమే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ వి ప్ లక్ష్మణ్ కుమార్**

**సూర్య పెగడపల్లి**



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 88 లబ్దిదారులకు పంపిణీ చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, రాష్ట్ర అవసరాలకు అనుకూలంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అర్హులైన అందరికీ పథకాలు అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గారంటీలో నాలుగు పథకాలు అమలు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. పేదల ఆరోగ్య కోసం వేల కోట్లు వెచ్చించి ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తూ, ఎంతో మంది పేద ప్రజలకు అండగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి రవీందర్ నాయక్, ఎంపీడీవో ఏ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం

**- స్పీకర్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలి -కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ**

**సూర్య ముత్తారం**

మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు. స్పీకర్ గడ్డం ప్రసాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. అసెంబ్లీ సమావేశాలలో భాగంగా పవిత్ర దేవాలయంగా భావించి రాష్ట్ర ప్రజల కోసం వారి అవసరాల కోసం చట్టాలు తయారు చేసే పవిత్రమైన శాసనసభలో సభ అధిపతి దళిత జాతి నాయకుడైన గడ్డం ప్రసాద్ ను అగౌరపరిచే విధంగా మాట్లాడినటువంటి వ్యాఖ్యలకు నిరసనగా ముత్తారం ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,



జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మాట్లాడుతూ దళిత నాయకుడు స్పీకర్ గా జీర్ణించుకోలేక పోతున్నారని, అందుకే స్పీకర్ను టార్గెట్ చేశారని అన్నారు. మొదటి నుండి బిఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అని అన్నారు. దళిత హక్కులను బడుగు బలహీన వర్గాల హక్కులను వారిని కాపాడుకోవడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పారు. కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ కు భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, బొల్నేని బుచ్చం రావు, బక్కతట్ల కుమార్, తాటిపాముల శంకర్, అలుగం సంపత్, బాలసాని రాజకుమార్, చందు, గుడి కొండల్ రెడ్డి, అకోజ్ అశోక్, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి, సింగనవేన సదయ్య యాదవ్, ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ఎస్సీ సెల్ శేఖర్, పెగడ రాజేందర్, రాకేష్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 'ఖని' లో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**-దొర అహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కొలిపాక సుజాత**

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని నిండు సభలో అవమానించడాన్ని గర్హిస్తూ ఆదివారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, తాజా మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత మాట్లాడుతూ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి వ్యాఖ్యలను కేటిఆర్, హరీష్ రావు సమర్ధించడం దురదృష్టకరమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదని, ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్, కేటిఆర్, హరీష్



రావు పాల్గొనలేదని విమర్శించారు. రాజ్యంగా బద్ధమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచన సంబోధనను సమర్ధిస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటిఆర్ మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల ప్రజలను, బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని దొర అహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు అని అన్నారు. జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేస్తే కేటిఆర్, హరీష్ రావులు ధర్నాకు దిగడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధం సంఘాల నాయకులు కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్ ఎండి.ముస్తఫా, పెద్దెల్లి ప్రకాష్, కొప్పుల శంకర్, గట్ల రమేష్, ధూళికట్ట సతీష్, ఆడేపు రవి, నజీమోద్దీన్, గుండేటి శంకర్, గుంపుల తిరుపతి, మధు, సాంబమూర్తి, దొంత శ్రీను, కొమ్ము వేణు, పంజా శ్రీనివాస్ తదితరులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీనరసింహ స్వామి దక్షిణ దిగ్యాత్ర

**- పోలీస్ స్టేషన్లో పూజలందుకున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి**

**- ఘనంగా స్వాగతం పలికిన పోలీసు అధికారులు**

**- వివిధ వేషాధారణలలో పోలీస్ లు**

**సూర్య ధర్మపురి:**

కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా కొనియాడుతున్న శ్రీ ధర్మపురి యోగ, ఉగ్ర నరసింహస్వామి వార్ల దక్షిణ దిగ్యాత్ర ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.



బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతీ ఏడాది స్వామివారు పోలీస్ స్టేషన్ కు రావటం అనవాయితీ. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఎస్పి రఘుచందర్ ల ఆధ్వర్యంలో సీఐ రామ్ నరసింహ రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ ల పర్యవేక్షణలో పోలీస్ స్టేషన్లో స్వామివారికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు దేవాలయ మునకు వెళ్లి స్వామి వారిని మంగళ వాయిద్యములు, మేళతాళాల మధ్య నృసింహస్వామి, శివుని వేషధారణలో పలువూరు రక రకాల నృత్యాలు చేసుకుంటూ వేలాది మంది భక్తులు వెంటరాగా మహిళలు మంగళ హారతులతో పోలీస్ స్టేషన్ కు స్వాగతం పలికారు. స్టేషన్ ఆవరణలో వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన వేదిక పైన స్వామి వార్లను ఆశీనులను చేశారు. వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, గొల్లపల్లి, బుగ్గారం, వెలుగ టూర్ ల సీఐ, ఎస్సైలు, ధర్మపురి పోలీసులు, భక్తులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలి

**- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్**

**సూర్య పెగడపల్లి**

దళితుల అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా ఎదగాలంటే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని, సబ్ ప్లాన్ నిధులను ఇతర అభివృద్ధి పనులకే కాకుండా స్వయం ఉపాధి పథకాలు సంక్షేమ పథకాలకు అందించి దళితుల అభివృద్ధికి దోహదపడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దళితులకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గత ప్రభుత్వం దళిత బందును దళితులకు పది లక్షలు ఇస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ దళితులకు అంబేద్కర్ అభయస్తం కింద 12 లక్షలు ఇస్తామని, దాని గురించే మాట్లాడడం లేదని ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకుని అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షలు ఇవ్వాలని, అర్హులైనటువంటి నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు మణుగూరు హనుమంతు, ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, నాయకులు శనిగరపు ప్రవీణ్, రామిల్ల రాంబాబు, మంథని రాజు, ఇరుగురాల శ్రీనివాస్, గంగ నరసయ్య, మంతెన స్వామి, సుంకే ప్రకాష్, ఆత్మకూరు రాజేష్, బొమ్మల స్వామి, కుంటాల లచ్చయ్య, కొత్తూరు నరసయ్య, మల్లారపు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.




# పారడైజ్ హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు...

**సూర్య కొత్తపల్లి......**

కొత్త పల్లి ప్యార డైజ్ హైస్కూల్ ఆదివారం రోజున వార్షికోత్సవ వేడుకలు కొత్తపల్లిలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (%జదీూజు%) వేదికగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించి నటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు వివిధ అంశాలపై చేసిన నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మహేశ్వర్ కరీంనగర్ %=.ణ.ూ%, రుద్ర రాజు మాజీ కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్, విద్యా సంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి గారు మరియు ప్రిన్సిపల్ వసంత వైస్ ప్రిన్సిపల్ మధు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు తదుపరి చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి తమ పాఠశాల విద్యార్థులను పోటీ ప్రపంచానికి అనుగుణంగా తయారు చేస్తున్నామని, విద్యార్థులకు విద్యార్థి దశలోనే విషయ పరిజ్ఞానాన్ని సృజనాత్మక శక్తిని పెంపొందించే వంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రణవ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో మురారి రమేష్ కూతురు వివాహ వేడుకల్లో, బోయిన విద్యాసాగర్ కూతుళ్ళ కర్ణ వేదిక కార్యక్రమంలో అలాగే సింగిరెడ్డి మల్లారెడ్డి మనవడి మొదటి పుట్టిన రోజు వేడుకల్లో ఆదివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పాల్గొని ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సతీష్ గౌడ్, గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పత్తి సమ్మిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సతీష్ యాదవ్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాణీ పాఠశాలకు సింగరేణి సహకారం ఉంటుంది

**- ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



వాణీ సెకండరీ పాఠశాలకు సింగరేణి సహకారం ఉంటుందని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఠశాల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ అండ్ కరస్పాం డెంట్ దాసరి ప్రశాంత్ రెడ్డి, ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత విలువైన సంపా దన ఏదైనా అంటే అది చదువు ఒక్కటే అని, మనకు ఘనమైన సంపాదన ఏదైనా ఉంటే మన పిల్లలే అని, అత్యంత విలువ మన పిల్లలకి ఉన్నత విద్య అందించడం మన అందరి కర్తవ్యం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ బాపురెడ్డి, వాణి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రావణ్ కుమార్, పీఈటి బొద్దుల తిరుపతి, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగాఎన్ ఎస్ వి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**సూర్యమల్యాల**




విద్యార్థుల పై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని ఉపాధ్యాయులు బోధించిన విధానాలను తప్పనిసరిగా పాటిస్తూ సమాజంలో ఆదర్శంగా జీవితాన్ని కొనసాగించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు ఆదివారం జగిత్యాల పట్టణంలోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో ఫ్లోరెన్స్ పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నైపుణ్యం చాలా ముఖ్యమైనదని నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి సృజనాత్మకతను పెంపొందించుకొని ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా నేటి కాలంలో విద్యార్థులందరూ కృత్రిమ మేధస్సు గురించి తెలుసుకోవాలని సమాజంలో చోటు చేసుకున్నటువంటి మార్పులను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాలని ఇతరుల కంటే పై చేయి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఏఓ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు.